ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

తేమ శాతం నిర్దేశించి ధాన్యం కొనుగోలు చేయాలి

- అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

కొత్తకోట, ఏప్రిల్ 9 : వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యంలో తేమ శాతం నిర్దేశించిన స్థాయిలో వచ్చిన వెంటనే తూకం వేసి లోడ్ చేయాలని అదనపు కలెక్టర్ జి.వెంకటేశ్వర్లు ఆదేశించారు. బుధవారం మండల కేంద్రంలో పీఏసీసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు కలగకుండా టెంట్ వేసి ఫ్లెక్సీ కట్టడం తోపాటు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలన్నారు. ధాన్యం పరిశుభ్రత విషయంలో రైతులకు అవగాహన కల్పించాలని ఇన్‌చార్జిలు, వ్యవసాయ అధికారులకు సూచించారు. ఒక కేంద్రంలో ఒకే రకమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని దొడ్డు, సన్నరకం ధాన్యం ఒకే దగ్గర కొనుగోలు చేయడానికి అనుమతించేది లేదని తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో ధాన్యంలో తాలు లేకుండా చే సేందుకు ఫ్యాన్లు, సరిపడా గన్నీ బ్యాగులు, టార్పాలిన్ కవర్లు ఖచ్చితంగా ఉండాలని, లేకపోతే మార్కెటింగ్ అధికారిని సంప్రదించాలన్నారు. ధాన్యం కొనుగోలు చేసేటప్పుడు తేమ శాతాన్ని పరిశీలించడంతో పాటు తాలు లేకుండా చూసుకోవాలని సూచించారు. ధాన్యాన్ని కొనుగోలు చేసిన తర్వాత లోడింగ్ జరిగి, అన్‌లోడింగ్ చేసుకుంటేనే రైతులకు నగదు పడుతుందని, అందుకే డేటా నమోదు వేగంగా జరగాలన్నారు. అనంతరం మండలంలోని వెల్టూరులోని ఏఎంసీ ధాన్యం గోదాం పరిశీలించారు. ధాన్యం స్టోర్ చేయడానికి కావాల్సిన పరిస్థితులపై ఆరా తీశారు. అదనపు కలెక్టర్ వెంట సివిల్ సప్లయి డీఎం జగన్, కొత్తకోట తాసీల్దార్ వెంకటేశ్వర్లు, పీఏసీసీల ఇన్‌చార్జిలు ఉన్నారు.

నకిలీ విత్తనాలు సరఫరా చేస్తే చర్యలే..

పోలీసు అధికారుల సమీక్షలో మాట్లాడుతున్న ఎస్పీ తోట శ్రీనివాస్‌రావు

- గద్వాల ఎస్పీ శ్రీనివాసరావు

గద్వాల అర్బన్, ఏప్రిల్ 9 : పంట పండించే ఏ రైతు నకిలీ విత్తనాలతో మోసపోకుండా చూడాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని ఎస్పీ తోట శ్రీనివాస రావు పోలీస్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. గత రెండు రోజుల పాటు రాష్ట్ర డీజీపీ అన్ని పోలీస్ కమిషనరేట్‌తో పాటు ఆయ పోలీస్ అధికారులు, ఎస్పీలతో నేరాలపై రివ్యూ సమావేశాలు నిర్వ హించి పలు సూచనలను వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాబోయే వర్షాకాలంను దృష్టిలో ఉంచుకొని ఇతర రాష్ట్రాల నుంచి నకిలీ సీడ్స్ జిల్లాలోకి రావడం గాని, జిల్లా నుంచి ఇతర ప్రాంతాలకు రవాణా గానీ కాకుండా పూర్తిగా నియంత్రించాలలన్నారు. అందుకు సహకరించిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని లేనిప క్షులో పీడీ యాక్ట్ క్రింద కేసులు నమోదు చేయాలని అదేశించారు. ఆరుగాలం శ్రమించి పంటలను పండించే రైతన్న నకిలీసీడ్స్‌తో మోసపోకుండా చూడాలని, ప్రత్యేక టాస్క్ ఫోర్స్‌లను ఏర్పాటు చేసి నిఘాతో పాటు తనిఖీ నిర్వ హించాలన్నారు. అలాగే బెట్టింగ్ యువత వెళ్లొదన్నారు. మాదకద్రవ్యాల వినియోగం జిల్లాలో కనిపించనప్పటికి వాటి సరఫరా, విని యోగంపై ప్రత్యేకనిఘా ఉంచాలని అదేశించారు. కార్యక్రమంలో డీఎస్పీ మొగిలయ్య,సీఐలు శ్రీను, రవిబాబు, టాటాబాబు, నాగేశ్వర్ రెడ్డి తదితరులున్నారు.

పటిష్ట విద్యావ్యవస్థకు కృషి

వనపర్తి, ఏప్రిల్ 9 (నమస్తే తెలంగాణ) :పటిష్ట విద్యావ్యవస్థకు పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘం పనిచేస్తున్నదని సంఘం జిల్లా అధ్య క్షుడు మైపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు పేర్కొన్నారు. సంఘం వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని గంజ్‌లోని జిల్లా కార్యాలయంలో ఆవిర్భావ కార్యక్రమాన్ని హెచ్ఎం గోపాల్‌రెడ్డి జెండా విష్కరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమానికి మద్దతుగా నిలిచారని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పల్లా శ్రీనివాసులు, గసర్లు, శేఖర్‌రెడ్డి, నాగరాజు, విష్ణువర్ధన్ రెడ్డి, కిరణ్, రాములు, పరంధాములు, సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

సన్నబియ్యం పంపిణీ ప్రారంభం

మదనాపురం, ఏప్రిల్ 9 : మండలంలోని కొత్తపల్లిలో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు, సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాలను బుధవారం ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు చేసిన 48గంటల్లోనే డబ్బులు ఖాతాల్లో జమ వుతాయన్నారు.

పత్రిక ప్రకటన
ఇందుమూలంగా M/s SUDEEPAA Chits Pvt. Ltd., కస్టమర్లకు తెలియజేయునది ఏమనగా, మా యొక్క చిట్ ఫండ్ కంపెనీ శాఖలు, మహబూబ్‌నగర్, నారాయణపేట మరియు వనపర్తిలో గల కస్టమర్లకు చిట్ డబ్బులు బకాయిలు ఉన్నవి మరియు కంపెనీకి రావలసిన లికవిడ్ డబ్బులు వసూలు చేసి కస్టమర్లకు చెల్లించుటకు చట్టపరమైన అనుమతులు తీసుకొని (Registrar of Chits Telangana / IG. Stamps & Registration) మా కంపెనీ న్యాయవాది శ్రీ. వాడ్యాల శ్రీనివాస్‌రెడ్డిగారి ద్వారా, Asbitration Cases సంబంధిత Dy. Registrar of Chits గారి నుండి ఉత్తర్వులు తీసుకొని, లికవిడ్ చేసి కస్టమర్లకు ఇవ్వాల్సిన డబ్బులు చెల్లించుటకు సిద్ధముగా ఉన్నాము. కావున కస్టమర్లు అందరూ సహకరించవలసిందిగా ప్రార్థన.
ఇట్లు
M/s SUDEEPAA Chits Pvt. Ltd.,
Mahabubnagar

ఆత్మకూర్‌ను రెవెన్యూ డివిజన్‌గా చేయాలి

అమరచింత, ఏప్రిల్ 9 : రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కు అన్ని అర్హతలు ఉన్న ఆత్మకూర్‌ను ప్రభుత్వం వెం టనే రెవెన్యూ డివిజన్‌గా ప్రకటన చేయాలని సీనియర్ న్యాయవాదులు తిప్పారెడ్డి, నారాయణగౌడ్, ఆత్మకూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జీకే రాములు, కార్యదర్శి దీవాన్జీ అశోక్‌కుమార్, న్యాయవాదులు ముకేశ్వర్ తదితరులు డిమాండ్ చేశారు. బుధవారం ఆత్మకూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. వందల ఏండ్లుగా సంస్థనంగా ఉన్న ఆత్మకూర్ గతంలో ధన్వాడ, నర్వ, దేవరకద్ర, అమరచింత, ఆత్మకూర్ మండలాల ప్రజలకు విస్తృతంగా సేవలందించి అనేక ప్రభుత్వ డివిజన్‌స్థాయి కార్యాలయాలకు నిల యం ఉందన్నారు. అన్ని అర్హతలు ఉన్న ఆత్మకూర్‌ను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేస్తామని అసెంబ్లీ ఎన్నికల ముందు మక్తల్‌కు వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారన్నారు. అలాగే ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి రెవెన్యూ డివిజన్ అంశంను శాసనసభలో ప్రస్తవించారన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
I, MALAK VIJAYALAXMI W/o M.NARSIMULU, R/o H.No. 1-9-29, Sanjay nagar, Maha bubnagar Town & District, T.S., my old name is MALKOLE VIJAYALAXMI, I have changed my name as MALAK VIJAYALAXMI.

అర్జెంటుగా కావలెను
★అర్జెంటుగా సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. వసతి సౌకర్యం కలదు. మంచి జీతం కలదు. సంప్రదించండి: 9392663777, 9246663777.
NT-329238

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

ధరలు పెంచుకుంటూపోతే జీవనం ఎలా?

- సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకటస్వామి
- గ్యాస్ ధరలు తగ్గించాలని

సీపీఎం ఆధ్వర్యంలో నిరసనలు, ర్యాలీలు

గద్వాల టౌన్, ఏప్రిల్ 9 : నిత్యం ధరలు పెంచుకు ంటూ పోతే జీవనం ఎలా సాగించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకటస్వామి ప్రశ్నించారు. గ్యాస్‌ధరల పెంపును నిరసిస్తూ బుధవారం జిల్లా కేంద్రం నుంచి పాతబస్టాండ్‌లో సీపీఎం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓపక్క ఆర్థిక సంక్షోభం వెంటాడుతుంటే మరోపక్క కేంద్రం ధరలను పెంచుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుందని ఆరోపించారు. చమురు ధరలు తగ్గినా ధరలు పెంచడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. గ్యాస్‌ధరలు పెరగడం వల్ల నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెరిగే అవకాశం ఉందని ఈ ప్రభావం సామాన్య, మధ్యతరగతి కుటుంబాలపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. నారిశక్తి అని బీరాలు పలికే బీజేపీ మహి ళలు ఇచ్చే శక్తి ఇదేనా అంటూ ఎద్దేవా చేశారు. ధరలు తగ్గే వరకు తమ పోరాటం సాగుతుందని చెప్పారు. కార్యక్రమంలో ఉప్పేరు నర్సింహ, పరుశరాముడు, గోవిందు, నరేశ్, చందు పాల్గొన్నారు.

గద్వాల జిల్లా కేంద్రంలో ఖాళీ సిలిండర్ల నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఎం నాయకులు

పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలి

కొత్తకోట, ఏప్రిల్ 9 : అంతర్జాతీయ మార్కెట్లో తగ్గిన క్రూడల్ అయిల్ ధరలకు అనుగు ణంగా వినియో గదారులకు ధరలను తగ్గించి ఇవ్వాలని సీపీఎం మండల కార్యదర్శి బొబ్బిలి నిక్సన్ అన్నారు. కేంద్ర ప్రభు త్వం గ్యాస్ ధరలను ఏకంగా రూ.50లు పెంచడం మరి దారుణమనన్నారు. కొత్తకోటలోని ఎస్సీ కాలనీలో బుధవారం సీపీఎం ఆధ్వర్యంలో మహి ళలతో గ్యాస్ సిలిండర్‌తో నిరస న తెలిపారు.

సిలిండర్ ధరలను తగ్గించాలి

వీపనగండ్ల, ఏప్రిల్ 9 : కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాలని కోరుతూ.. మండల కేంద్రంలో సీపీఎం మండల పార్టీ ఆధ్వర్యంలో బుధవారం రాస్తా రోకో నిర్వహించారు. కార్యక్ర మంలో సీపీఎం మండల కార్యదర్శి బాల్‌రెడ్డి నాయకులు నిరంజన్, ఆశన్న, వెంకటేశ్, నవీన్, ఆంజనే యులు తదితరులు పాల్గొన్నారు.

పెంచిన వంటగ్యాస్ ధరలను తగ్గించాలి

అమరచింత, ఏప్రిల్ 9 : గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సీపీఎం మండల కార్యదర్శి గోపి, సభ్యులు వెంకటేశ్, అజయ్, రమేశ్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కమిటీ ఆధ్వర్యంలో పాతబస్టాండ్ ఆవరణలో నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో పలువురు సీపీఎం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సిలిండర్ ధరలను తగ్గించాలి

అలం పుల్ చౌరస్తా, ఏప్రిల్ 9 : నిత్యవసర సరుకుల ధరలు పెరిగి ప్రజలు అల్లాడుతుంటే కేంద్ర ప్రభుత్వం మాత్రం సిలిండర్లపై రూ.50 పెంచి ప్రజలపై భారాలు మోపడం సరికాదని సీఐటీయూ మండలఅధ్యక్షుడు వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం ఉండవల్లి మండల కేంద్రంలోని సంఘం ఆధ్వర్యంలో ఖాళీ సిలిండర్లతో నిరసన తెలిపారు.

కార్యక్రమంలో నాయకులు షేక్షావలి, నాగరాజు, అంజి, రా జు, సీతారా ములు, నరసింహ పాల్గొన్నారు.

వీపనగండ్లలో సిలిండర్లతో రాస్తారోకో నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

అమరచింతలో ఖాళీ సిలిండర్లతో నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

అలంపూర్‌లో సిలిండర్‌తో నిరసన తెలుపుతున్న సీఐటీయూ నాయకులు

ఎస్ఏ-2 పరీక్షలు తనిఖీ చేసిన ఎంఈవో

ధరూరు, ఏప్రిల్ 9 : విద్యార్థులు క్వశ్చన్ పేపర్ బాగా చదివి జవాబులు రాయాలని ఎంఈవో రవీంద్రబాబు సూచించారు. బుధవారం ఆయన మండలంలోని జాంపల్లి, మన్నాపురం, ఓబులోనిపల్లి పా ఠశాలలను పరిశీలించి ఎస్ఏ-2 పరీక్షలను తనిఖీ చేశారు. అలాగే మధ్యాహ్న భోజనం నాణ్యతగా వండించి విద్యార్థులందరూ తిని వెళ్లేలా చూడాలని తెలిపారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యా యులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

చిన్నారులపై జాగ్రత్తలు తీసుకోవాలి

మల్దకల్, ఏప్రిల్ 9 : వేసవి దృష్ట్యా అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారుల ఆరోగ్య విషయాలపై టీచర్లు, ఆయాలు జాగ్రత్తలు తీసుకోవాలని సూపర్‌వైజర్ నాగరాణి అన్నారు. బుధవారం పోషణ పక్షోత్స వాల్లో భాగంగా మండలంలోని బిజ్వారంలో గర్భిణులు, బాలంతలకు ప్రత్యేక సమావేశాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ నాగరాణి గర్భిణులు, రెండేండ్ల లోపు వయస్సు గల పిల్లల సంర క్షణలపై ఆరోగ్య సల హాలు, సూచనలు పోషకా హార జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో టీచర్లు వరలక్ష్మి, పార్వతి, ఆనంతమ్మ, లక్ష్మి, ఏఎన్ఎం అజూబా, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రేషన్ షాప్ తనిఖీ

పెద్దమందడి, ఏప్రిల్ 9 : మండల కేంద్రంలోని 18 వ రేషన్ షాపును కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం తాసీల్దార్ సరస్వతీ తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రేషన్‌షాపుల నిర్వాహకులు సమ యపాలన పాటించాలని, ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు తప్పనిసరిగా రేషన్ షాప్ తెరిచి ఉంచాలన్నారు. అనంతరం తూకాలను పరిశీలించారు. ఆమె వెంట ఆర్ఐ గణేశ్ ఉన్నారు.

పార్టీ బలోపేతం కోసం కృషి చేద్దాం

అలం పుల్,ఏప్రిల్ 9 : భాజపా బలో పేతం కోసం అందరం కలిసి సమిష్టిగా కృషి చేద్దామని పార్టీ జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు అన్నారు. బుధవారం అలంపూరు పట్టణంలో మండల పార్టీ అధ్య క్షుడు గొంగళ్ళ ఈశ్వర్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో మండలంలోని ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చిన్నారులలో నైపుణ్యాలను గుర్తించాలి

రాజోళి, ఏప్రిల్ 9 : చిన్నారులు సృజనాత్మకత, నైపుణ్యాలు కలిగి ఉంటారని ఎంఈవో భగీర థరెడ్డి అన్నారు. మండలకేంద్రంలో ఎంపీపీఎస్ న్యూఫ్లాట్స్ పాఠశాలలో సబ్జెక్టు మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎంవీఎఫ్, మండలవిద్యాశాఖ అధ్వర్యంలో సబ్జెక్టు మేళా నిర్వ హించినట్లు తెలిపారు. కార్యక్రమంలో దస్తగిరి, నిషాక్, అబ్దుల్ రహమాన్, బసవరాజు పాల్గొన్నారు.

బాలల చట్టాలపై అవగాహన

పాన్‌గల్, ఏప్రిల్ 9 : మండలంలోని అన్నారంతండాలో ఉపాధి కూలీలకు బుధవారం బాలల హక్కులు, రక్షణ చట్టాలపై జిల్లా బాలల పరిరక్షణ సోషల్ వర్కర్ నరేందర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాల్య వివాహాలు చేయరాదని, మైనర్లను పనుల్లో పెట్టుకోరాదని తెలిపారు.

ఉత్కంఠగా బండలాగుడు పోటీలు

అయిజ రూరల్,ఏప్రిల్ 9 : శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని ఈడిగోనిపల్లి లో నిర్వహించిన బండలాగుడు పోటీలు బుధవారం ముగిసాయి. మొత్తం 15జతల ఎద్దులు పోటీల్లో పాల్గొన్నాయి. నాలుగు పళ్ల విభాగంలో మొదటి బహుమతిగా రూ.10వేలు మొగిలి చిన్నతిమ్మయ్య ఎడ్లు, రెండో బహుమతి పిడుదల జయరాములు ఎడ్లు రూ.5వేల కైవసం చేసుకున్నాయి. సేద్యపుటెద్దుల విభాగం మొదటి బహుమతిగా రూ.10వేల మొగిలి పెద్ద ఆంజనేయులు ఎడ్లు, రెండో బహుమతి రూ.5వేలు బోయ మల్లకల్ ఎడ్లు కైవసం చేసుకున్నాయి. గెలుపొందిన ఎడ్ల యజమానులకు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో బడేసాబ్ యాదవ్, దాసరి నాగన్న, మల్లకల్, ఆంజనే యులు, తిమ్మప్ప, దయ్యం నాగన్న, లింగం సోమన్న, బోయ గంగన్న పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయ నిర్మాణానికి విరాళం

కొత్తకోట, ఏప్రిల్ 9 : కొత్తకోటలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప ఆలయ నిర్మాణానికి కొత్తకోట పట్టణ చెందిన కీ శే.పాపయ్యగారి కొండారెడ్డి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు పార్వతమ్మ వారి కుమారులు సునీతాకృష్ణారెడ్డి దంపతులు, నరేందర్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి రూ. 2,51,116 విరా ళాన్ని అయ్యప్ప సేవా సమితి సభ్యుల కు అందజేశారు. ఈ సందర్భంగా అయ్యప్ప సేవా సమితి సభ్యులు ధూపం నాగరాజు, బలి జ లింగేశ్వర్, విశ్వనాథం గంగాధర్, వేముల సుధాకర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, భా స్కర్, రవి, ఎల్లారెడ్డి, పెంటయ్య, రఘునా థరెడ్డి, వేముల సంతోష్, భీమ కిశోర్ వారిని శాలువాతో సన్మానించారు.

ధాన్యం కొనుగోళ్లు పారదర్శకంగా చేపట్టాలి

- గద్వాల కలెక్టర్ సంతోష్

గద్వాల, ఏప్రిల్ 9 : జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా, పొరపాట్లకు తావులేకుండా చేపట్టాలని కలెక్టర్ సంతోష్ అధికారులకు ఆదేశించారు. బుధవారం ఐడీఓసీ సమావేశహాల్‌లో ధాన్యం కొనుగోలు శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. 2024-25 యాసంగి సీజన్‌లో ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజా వూ నిర్వ హించేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. కొనుగోలుకు అవసరమైనా గన్నిబ్యాగులు, టార్పాలిన్ కవర్లు ముందుగానే సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద తాగునీటి, ఓఆర్ఎస్ సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. తేమశాతం రైతులకు సన్న రకాల ధాన్యానికి క్వింటాకు రూ.2,320, మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ కలిపి రూ.2,820 చెల్లింపును స్పష్టంగా చూపించేలా చార్ట్‌ను రూపొందించి కొనుగోలు కేంద్రంలో ప్రదర్శించాలని అధికారులకు ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

తాసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న సీపీఐ నాయకులు

హామీలను నెరవేర్చాలి

అమరచింత, ఏప్రిల్ 9 : సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీ ఎన్నికల్లో రైతులకిచ్చిన రూ.2 రుణమాఫీ హామీ నెరవేర్చాలని సీపీఐ ఆత్మకూర్ మండల కార్యదర్శి రాబర్ట్ డిమాండ్ చేశారు. బుధవారం ఎన్నికల ముందు రైతులకిచ్చిన హామీల ప్రకారం తక్షణమే రూ.2ల క్ష రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తు పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి తాసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తాము అధికారంలోకి వస్తే వంద రోజుల్లోనే రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేయడంతో పాటు రైతు భరోసా ఎకరాకు రూ.15వేల ఇస్తామని హామీలు ఇచ్చి అధికారంలోకి ఏడాది గడిచిరా ఇప్పటికీ రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ కాక రైతులు నిత్యం బ్యాంకుల చుట్టూ కాళ్లు అరిగిపోయేలా తిరుగుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తాసీల్దార్ షేక్‌చాంద్‌పాషా కు అందజేశారు.

డీసీఎం ఢీ కొని వ్యక్తికి గాయాలు

మల్దకల్, ఏప్రిల్ 9 : గుర్తు తెలియని డీసీఎం ఢీ కొని వ్యక్తికి గాయా లైన ఘటన గద్వాల మండలం పరుమాల స్టేజీ సమీపంలో బుధవారం చోటుచేసుకున్నది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం మండలంలోని అమరవాయి గ్రామానికి చెందిన గడ్డ మీద రాజు (35) గద్వాల పట్ట ణానికి ఉదయంపనుల నిమిత్తం బైక్ వెళ్లి పనులు తిరుగు ప్రయాణమయ్యాడు. ఈ క్రమంలో పరుమాల స్టేజీ సమీపంలోకి రాగానే అయిజ నుంచి గద్వాల వైపు వెళ్తున గుర్తుతెలియని డీసీఎం బైక్‌ను ఢీకొట్టిందన్నారు. దీంతో రాజుకు గాయాలు కాగా అంబులెన్స్‌లో చికిత్స నిమిత్తం గద్వాల ప్రభుత్వ దవా ఖానకు తరలించినట్లు తెలిపారు. తండ్రి వీరన్న గద్వాల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

పురుగుల మందు తాగి యువకుడు మృతి

రాజోళి, ఏప్రిల్ 9 : పురుగుల మందు తాగి యువకుడు మృతిచెందిన ఘటన మండల కేంద్రంలో బుదవారం చోటు చేసుకున్నది. బాధితుల కథనం ప్రకారం మండల కేంద్రానికి చెందిన చంద్రకళ కుమారుడు ఈరన్న(22)కు గతేడాది నుంచి పచ్చకా మేళ్ల వ్యాధి బాధపడుతుండేవాడు. ఈ క్రమంలో మనస్తాపంతో మద్యానికి బానిసై మెంటల్‌గా ప్రవర్తించేవాడని కుటంబ సభ్యులు తెలిపారు. మానసిక వైద్యులతో వైద్యం అంధించినా ఫలితం లేకపోవడంతో తల్లి చంద్రకళ ప్రవర్తన మార్చుకోవాలని మందలించింది.దీంతో ఈరన్న క్షణికావేశంతో ఈనెల 5వతే ఢీ పురుగుల మందు తాగాడు. వైద్య నిమిత్తం కర్నూల్ ప్రభుత్వ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మంగ ళూరం రాత్రి మృతి చెందాడు. తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఏఎస్సై ప్రేమ్ కుమార్ తెలిపారు.

చెరువులో వ్యక్తి గల్లంతు

గోపాల్‌పేట, ఏప్రిల్ 9 : చెరు వులో వ్యక్తి గల్లంతైన ఘటన మండలంలోని పొల్కెపహాడ్ గ్రామంలో చోటు చేసుకున్నది. గ్రామస్తుల కథనం మేరకు.. గ్రామానికి చెందిన మిద్దె చిన్నరాములు(40) మంగ ళూరం సాయంత్రం వెళ్లాడు. ఎంతకీ ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు అంతటా వెతికారు. బుధవారం ఉదయం పొలంవద్ద అతడి బట్టలు,గోపాల్‌పేట పెద్ద చెరువు వద్ద అతడి చెప్పులు, లైటర్ కనిపించాయి. దీంతో కుటుంబసభ్యులు, గ్రామస్తులు చెరు వులోకి దిగి రాత్రివరకు వెతికారు. ఆచూకీ లభించలేకపోవడంతో పోలీసులకు సమాచారం అందించారు. చేపలకు వెళ్లి ప్రమాదవశాత్తు నీట మునిగి ఉంటాడని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

నీటమునిగిన వ్యక్తి శవమై తేలాడు

గోపాల్‌పేట, ఏప్రిల్ 9 : ప్రమాదవశాత్తు కుంటలో పడిన వ్యక్తి శవమై తేలిన సంఘటన మండలంలోని లక్ష్మీ తండాలో చోటు చేసుకున్నది. ఎస్సై నరేశ్‌కుమార్ కథనం మేరకు.. తండాకు చెందిన కిషన్‌నాయక్ (39)కు ధర్మ తండాకు చెందిన పద్మతో 15ఏండ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ముగ్గురుపిల్లలు. భార్యాభర్తల మధ్య గొడవతో ఐదు నెలలుగా కిషన్ ఒక్కడే తండాలో ఉంటూ, కూలీపని చేసుకుంటూ.. జీవనం సాగిస్తున్నాడు. ఇది ఇలా ఉండగా అతడు మంగళవారం ఉదయం తండా సమీపంలోని కొత్త కుంట వద్ద అతడి చిన్నాన్న కరెంటు మోటరు సరిగా పనిచేయక పోవడంతో మోటరు పరిశీలించేందుకు పోయి, ప్రమాదవ శాత్తు కుంటలో పడ్డాడు. ఈత రాకపోవడంతో నీటమునిగి ప్రాణాలు వదిలాడు. తండావాసులు కుంటలో వెతికినా ఫలితం లేకుండా పోయింది. బుధవారం అతడు నీటిలో శవమై తేలి కనిపించాడు. మృతుడి తల్లి కోటమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, మృతదే హాన్ని వనపర్తి ప్రభుత్వ దవా ఖానలో పోస్టుమార్టం చేయించి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

అదుపుతప్పి బొలేరో..

అమరచింత, ఏప్రిల్ 9 : పట్టణంలోని ఒకటోవార్డులో బుధవారం సాయంత్రం బులేరో వాహనం అదుపుతప్పి ఇంట్లోకి దూసు కెళ్లగా పెనుప్రమాదం తృటిలో తప్పిపోయి ఇంట్లో బాలికకు గాయా లైన ఘటన చోటుచేసుకున్నది. ఇందుకు సంబంధించి శివాజీనగర్ కాలనీవాసులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని జీఎస్ నగర్‌లో నివాసం ఉంటున్న శంకర్ బొలేరో వాహనంతో శివాజీనగర్ మీదుగా వెళ్తుండగా అదుపుతప్పి కాలనీలోని మల్లంగ్ ఇంట్లోకి దూసు కెళ్లింది. కాగా పెనుప్రమాదం తప్పి ఆ పక్కన ఉన్న మల్లంగ్ కూతురుకు బలమైన గాయం కావడంతో వాహనం బయటకు తీసి బాలికను దవాఖానకు తర